### ఎంపీటీసీకి మాజీ మంత్రి పరామర్శ

ఏదుల ఎంపీటీసీ నరేందర్‌ను పరామర్శిస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

గోపాల్‌పేట, ఫిబ్రవరి 17: ఏదుల మండల కేంద్రానికి చెందిన ఎంపీటీసీ పి.నరేందర్ శుక్రవారం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లోని నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్నారు. శనివారం ఆయనను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి దవాఖానకు వెళ్లి పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఆయన వెంట సర్పంచ్ భర్త వెంకటయ్య, జిల్లా గొర్రెల కాపరుల సంఘం ఉపాధ్యక్షుడు చంద్రయ్య యాదవ్, డైరెక్టర్ పరశురాంయాదవ్, నాయకులు ఉన్నారు.

## పార్లమెంట్ ఎన్నికలకు ముందస్తు చర్యలు

- వనపర్తి కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్
- వివిధ పార్టీల నాయకులతో ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష

మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్

వనపర్తి, ఫిబ్రవరి 17: జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు ముందస్తు చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమీకృత భవనంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. తప్పులు లేకుండా సిద్ధం చేసిన ఓటరు జాబితా, ఓటరు అవగాహన, పోలింగ్ స్టేషన్‌ల పేర్ల మార్పు వంటి అంశాలపై తీసుకున్న చర్యలను రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించారు. తుది ఓటరు జాబితా పచ్చిసప్ప టికీ డబుల్ ఓటర్లు, మరణించిన వారి పేర్లు తొలగించడం వంటి వాటిపై దృష్టి సారించామన్నారు. పొలిటికల్ పార్టీ ప్రతినిధుల దృష్టిలో ఇంకా ఏమైనా అంశాలు, ఫిర్యాదులు ఉంటే తెలియజేయాలని సూచించారు. ఓటరు జాబితా రూపకల్పన, పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు వంటి అంశాల్లో ఎలాంటి సందేహాలు, ఫిర్యాదులు లేవని రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఓటరు జాబితా మున్సిపాలిటీ, మండలాల వారీగా వేరు చేసి ఇవ్వాలని కలెక్టర్‌ను కోరారు. ఇందుకు కలెక్టర్ వెంటనే అధికారులను ఆదేశించారు.

**ఈసీఐఎల్‌కు ఈవీఎంలు**

సమస్య తలెత్తిన ఈవీఎంలు 28 బ్యాలెట్‌లు, ఒక కంట్రోల్, 12వీవీప్యాట్ యూనిట్లను శనివారం వివిధ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ప్రత్యేక వాహనంలో పోలీసు భద్రతతో హైదరాబాద్‌లోని ఈసీఐఎల్ కంపెనీకి తరలించామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్‌గంగ్వార్, ఆర్డీవో పద్మావతి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సయ్యద్ జమీల్, రహీమ్, శంకర్, ప్రవీణ్, వేణాచారి, వంశీకృష్ణ పాల్గొన్నారు.

**డీటీసీపీ లేఅవుట్ ప్లాట్లనే కొనాలి**

ప్రభుత్వ ఉత్తర్వులున్ను డీటీసీపీ ఆమోదిత లేఅవుట్ ప్లాట్లనే ప్రజలు కొనుగోలు చేయాలని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి లేఅవుట్ కమిటీ సమావేశంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ఇప్పటి వరకు జిల్లాలో టీఎస్‌బీపాస్ ద్వారా మొత్తం 11 దరఖాస్తులు వచ్చాయని, వాటిని కమిటీ ద్వారా క్షుణ్ణంగా పరిశీలించినట్లు పేర్కొన్నారు. వాటిలో కేవలం 2 మాత్రమే నిబంధనలకు లోబడి ఉన్నందును ఆమోదించినట్లు తెలిపారు. మిగతా 9 లేఅవుట్ నిబంధనల అనుసారం లేవని కమిటీ ద్వారా తిరస్కరించినట్లు తెలిపారు. ఆర్ అండ్‌బీ, పీఆర్, ఇరిగేషన్, విద్యుత్, రెవెన్యూ అధికారులతో కూడిన కమిటీలో నిబంధనల ప్రకారం ఎలాంటి సౌకర్యాలు లే అవుట్‌లో ఉన్నాయో పరిశీలించినట్లు తెలిపారు. నిబంధనల ప్రకారం అంతర్గత రోడ్లు, గ్రీనరీ, అవెన్యూ ప్లాంటేషన్, ఓవర్ హెడ్ ట్యాంకులు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, డ్రైన్, సెప్టిక్ ట్యాంక్, మాస్టర్ ప్లాన్ అప్రోచ్ రోడ్డు తదితర మొత్తం 18 రకాల సౌకర్యాలు అందుబాటులో ఉన్నయో లేదో పరిశీలించి రెండింటికి మాత్రమే కమిటీ ఆమోదం తెలిపిందన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, నగేశ్, ఆయా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిపై ఎమ్మెల్యే దృష్టి సారించాలి: ఎంపీపీ

మదనాపురం, ఫిబ్రవరి 17: దేవరకద్ర నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి దృష్టి సారించాలని ఎంపీపీ పద్మావతి, జెడ్పీటీసీ కృష్ణయ్య అన్నారు. శనివారం వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి నివాసంలో బీఆర్ఎస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి దేవరకద్ర నియోజకవర్గం గురించి అన్నీ అబద్దాలే చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి చేశారనే విషయం ప్రజలకు తెలుసని, ఎన్ని అబద్దాలు చెప్పినా ఎవరూ నమ్మరని అన్నారు. కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియాలో బీఆర్ఎస్ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. ఎమ్మెల్యే పోలీస్ వ్యవస్థను ఉపయోగించుకొని బీఆర్ఎస్ కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, ఇది మంచిపద్ధతి కాదనిహితవు పలికారు. కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జయంతి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు యాదగిరి, యూత్ అధ్యక్షుడు రాజ్‌కుమార్, గ్రామాధ్యక్షుడు బాలకృష్ణ, మాజీ సర్పంచులు శ్రావణి, ఆంజనేయులు, శివశంకర్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు సత్యం యాదవ్, భాగ్యలక్ష్మి, నాయకులు చాంద్‌పాషా, అశోక్, మాసన్న పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319440-All

**WANTED**

స్థానిక మహబూబ్‌నగర్‌లో షోరూమ్‌లు, ప్రైవేట్ కార్యాలయాలు, దుకాణాలు, ప్రైవేట్ ఆసుపత్రులు, హోటళ్లు, ప్రైవేట్ పాఠశాలలు మరియు మొదలైన వాటియందు పని చేయుటకు సేల్స్ మ్యాన్, ఆఫీస్ బాయ్‌లు, క్యాషియర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, డ్రైవర్లు, నర్సులు మరియు అన్ని రకాల ఉద్యోగస్తులు కావలెను. సెక్యూర్ అసోసియేట్స్ మ్యాన్‌పవర్ సర్వీసెస్ ద్వారా, న్యూ టౌన్ మహబూబ్‌నగర్.
సంప్రదించండి. మొబైల్ నెంబర్స్ : 8142193223, 9573960205.

**మద్యం (అల్కహాల్) మానించబడును**

★త్రాగుడు (అల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా ఆయుర్వేద మందుతో మాన్పించవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899.
NT-319957

**ప్లాట్లు కొనబడును**

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, పసుమాముల, రామోజీ, కోహెడ, సాగర్ పంపు, గుంతపల్లి, బాటసింగారం, తూప్రాన్‌పేట్, మల్కాపురం, పోచంపల్లిలో ప్లాట్లు కొనబడును. J.సుధాకర్ గౌడ్: 9948172307, 9390846522.
NT-313886

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్రెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

# తెలంగాణ స్వాప్నికుడు కేసీఆర్

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్
- ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు
- కేక్ కటింగ్‌తో బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు
- దవాఖానల్లో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ

వనపర్తి, ఫిబ్రవరి 17: స్వరాష్ట్ర స్వాప్నికుడు కేసీఆర్ అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, గట్టుయాదవ్, పట్టణాధ్యక్షుడు పలుస రమేశ్‌గౌడ్ పేర్కొన్నారు. తెలంగాణ తొలిముఖ్య మంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలను శనివారం జిల్లాలో బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌లు కట్‌చేసి, మిఠాయిలు పంచారు. వనపర్తిలో బీఆర్ఎస్ జిల్లా, పట్టణాధ్యక్షుడు గట్టు యాదవ్, రమేశ్‌గౌడ్ సంయుక్తంగా ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు, బ్రెడ్లు అందజేశారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించిన కార్యక్రమంలో కేక్ కట్‌చేసి రైతులకు తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్ర ఏర్పాటు, నీళ్లు, నిధులు, ఉద్యోగాలు కేసీఆర్‌తోనే సాధ్యమయ్యాయన్నారు. ప్రజల గుండెల్లో కేసీఆర్ పేరును మార్చలేరన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ, సీనియర్, యువ, నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**సబ్బండ వర్గాల ఆశాదీపం కేసీఆర్**

అయిజ, ఫిబ్రవరి 17: రాష్ట్రంలోని సబ్బండ వర్గాలకు ఆశాదీపం తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ అని బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు పల్లయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడు, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 70వ జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం పట్టణంలోని పీహెచ్‌సీలో గర్భిణులు, బాలింతలు, రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యులు మానస, మాజీ సర్పంచ్ కృష్ణ, లక్ష్మన్న, రంగన్న, చిన్న లక్ష్మన్న, చిన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

**గోపాల్‌పేట మండలంలో..**

గోపాల్‌పేట, ఫిబ్రవరి 17: గోపాల్‌పేట, రేవల్లి, ఏదుల మండలాల్లోని బీఆర్ఎస్ శ్రేణులు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచారు. గోపాల్‌పేట పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ చంద్రశేఖర్, రైతుబంధు మండలాధ్యక్షుడు అడ్డాకుల తిరుపతియాదవ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కోదండం, కోఆప్షన్ సభ్యుడు ఎండీ మతీన్, ఆయాగ్రామాల ప్రజాప్రతినిధులు, పార్టీశ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

**పెబ్బేరు మండలంలో..**

పెబ్బేరు, ఫిబ్రవరి 17: పెబ్బేరులోని సుభాష్ చౌరస్తాలో మాజీ సీఎం కేసీఆర్ చిత్రపటం వద్ద కేకు కట్ చేశారు. పార్టీ శ్రేణులు ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ, వైస్ చైర్మన్ కర్రెస్వామి, పార్టీ మండలాధ్యక్షుడు వనం రాములు, పట్టణాధ్యక్షుడు దిలీప్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**మదనాపురం మండలంలో..**

మదనాపురం, ఫిబ్రవరి 17: మండల కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణలో ఎంపీపీ పద్మావతి, జెడ్పీటీసీ కృష్ణయ్య, గ్రామాధ్యక్షుడు బాలకృష్ణ, బీఆర్ఎస్ నాయకులతో కలిసి కేక్ కట్‌చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జయంతి, ఎంపీటీసీ సంఘం మండలాధ్యక్షుడు కురుమయ్య, నాయకులు శ్రావణి, శివశంకర్, ఆంజనేయులు, జగన్, వెంకట్‌నారాయణ, రవీందర్‌రెడ్డి, శ్రావణ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఆత్మకూరు మండలంలో..**

ఆత్మకూరు, ఫిబ్రవరి 17: ఆత్మకూరులో నిర్వహించిన జన్మదిన వేడుకలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవికుమార్ యాదవ్ నేతృత్వంలో ఎంపీపీ శ్రీనివాసులు, మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్, వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కోటేశ్వర్, పీఏసీఎస్ అధ్యక్షుడు కృష్ణమూర్తి, మాజీ ఎంపీపీ శ్రీధర్‌గౌడ్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. కేక్ కట్‌చేసి పార్టీ శ్రేణులకు పంచారు. జై కేసీఆర్ నినాదాలతో హోరెత్తించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

**అమరచింత మండలంలో..**

అమరచింత, ఫిబ్రవరి 17: అమరచింత మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, మాజీ జెడ్పీటీసీ రాజేందర్‌సింగ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, కౌన్సిలర్లు సింధు, లెనిన్, నర్సింహులుగౌడ్ తదితరులు ఉన్నారు.

**కేటీదొడ్డి మండలంలో..**

కేటీదొడ్డి, ఫిబ్రవరి 17: మండల కేంద్రంలో కేక్ కట్ చేసి, ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు చక్రధర్‌రావు, పార్టీ మండలాధ్యక్షుడు ఉరుకుందు, వైఎస్ ఎంపీపీ రామకృష్ణానాయుడు, నాయకులు హనుమంతు, టీచర్ గోవిందు, యుగేంధర్‌గౌడ్, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**గట్టు మండలంలో..**

గట్టు, ఫిబ్రవరి 17: మండలంలోని రాయపురం పాఠశాలలో ఎంపీపీ విజయ్‌కుమార్ కేక్ కట్ చేసి విద్యార్థులకు తినిపించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రంగస్వామి, ప్రవీణ్, రాముడు, బస్వరాజ్, ఉప సర్పంచ్ జనార్దన్, మహదేవ్, పాగుంటప్ప, సిద్ధు, వెంకటేశ్, వీరేశ్, మారెన్న, జమ్మన్న, హెచ్‌ఎం అశ్విని, విద్యార్థులు పాల్గొన్నారు.

వనపర్తి మార్కెట్ యార్డులో కేక్ కట్‌చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**మల్దకల్ మండలంలో..**

మల్దకల్, ఫిబ్రవరి 17: మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో శనివారం బీఆర్ఎస్ శ్రేణులు కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రంలో సింగిల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి అధ్వర్యంలో కార్యాలయంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. బిజ్వారంలో ఎంపీపీ రాజారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో సింగిల్ విండో ఉపాధ్యక్షుడు విష్ణు, డైరెక్టర్లు , నాయకులు నరేందర్, మధు, కుమ్మరి శేఖర్, ఉప్పరి నారాయణ, పెద్దమల్లన్న, తిమ్మప్ప, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**గద్వాల క్యాంప్ కార్యాలయంలో..**

గద్వాల, ఫిబ్రవరి 17: జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతితో కలిసి మున్సిపల్ చైర్మన్ కేశవ్ కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు వారు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నాగిరెడ్డి, మురళి, నరహరిశ్రీనివాసులు, శ్రీమన్నారాయణ, ఎంపీపీ ప్రతాప్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, పీఏసీసీఎస్ చైర్మన్ సుభాన్, వైస్ ఎంపీపీ రామకృష్ణానాయుడు, జెడ్పీటీసీ రాజశేఖర్, మాజీ గ్రంథాలయ చైర్మన్ రామన్‌గౌడ్ నాయకులు పాల్గొన్నారు.

**ధరూరు మండలంలో..**

ధరూరు, ఫిబ్రవరి 17: మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు డీఆర్ విజయ్‌కుమార్, వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి కేక్ కట్ చేశారు. నాయకులకు, కార్యకర్తలకు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఆలయాల్లో పూజలు చేశారు. కార్యక్రమంలో జాంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ నర్సింహులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**పాన్‌గల్ మండలంలో..**

పాన్‌గల్, ఫిబ్రవరి17: మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ నాయకులు కేసీఆర్ జన్మదిన కేక్ కట్ చేశారు. అనంతరం దవాఖానలో రోగులు, కేజీబీవీలో విద్యార్థినులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రైతుబంధు మండల కన్వీనర్ వెంకటయ్యనాయుడు, నాయకులు చంద్రశేఖర్‌నాయక్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు సుబ్బయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**ఖిల్లాఘణపురం మండలంలో..**

ఖిల్లాఘణపురం, ఫిబ్రవరి 17: మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాళ్లకృష్ణయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సామ్యనాయక్, మాజీ సర్పంచ్ వెంకటరమణ, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, నాయకులు తదితరులు ఉన్నారు.

**పెద్దమందడి మండలంలో..**

పెద్దమందడి, ఫిబ్రవరి 17: మండల కేంద్రంలో సింగిల్ విండో అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్‌కట్ చేసి మిఠాయిలు పంచారు. పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పెద్దమందడి టౌన్ అధ్యక్షుడు సేనాపతి, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**చిన్నంబావి మండలంలో..**

చిన్నంబావి, ఫిబ్రవరి 17: మండల కేంద్రంలోని జెడ్పీటీసీ వెంకట్రామమ్మ నివాసంలో బీఆర్ఎస్ శ్రేణులు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు చిన్నారెడ్డి, డేగ శేఖర్, కురుమయ్య, గోపాల్‌నాయుడు ఉన్నారు.

**కొత్తకోట మండలంలో..**

కొత్తకోట, ఫిబ్రవరి 17: పట్టణంలోని చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ గుంతమౌనిక, మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, కౌన్సిలర్లు కేసీఆర్ జన్మదిన కేక్ కట్‌చేసి బీఆర్ఎస్ నాయకులకు పంచిపెట్టారు. బాబురెడ్డి, భీంరెడ్డి, నాగన్నసాగర్, జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

గద్వాల క్యాంప్ కార్యాలయంలో..

అయిజలో పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు

కొత్తకోట చౌరస్తాలో కేక్‌ను కట్ చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

పరీక్ష సామగ్రి అందజేస్తున్న గట్టు ఎంపీపీ విజయ్‌కుమార్

పెబ్బేరులో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆత్మకూర్‌లో కేక్ కటిచేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గాయిత్రి

మదనాపురంలో కేక్ కటిచేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పాన్‌గల్‌లో కేక్ కట్ చేస్తున్న నాయకులు

చిన్నంబావిలో కేక్ కటిచేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మల్దకల్ పీఏసీసీఎస్‌లో కేక్ కట్ చేస్తున్న చైర్మన్ తిమ్మారెడ్డి

కేటీదొడ్డిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

గోపాలపేటలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

## పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- జోగుళాంబ గద్వాల కలెక్టర్ సంతోష్

గద్వాల, ఫిబ్రవరి 17: ఈనెల 28నుంచి మార్చి 19 వరకు నిర్వహించనున్న ఇంటర్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఐడీవోసీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఇంటర్ పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఇంటర్ పరీక్షలు రాసే విద్యార్థుల కోసం 14 సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొదటి సంవత్సరం విద్యార్థులు 3,990 మంది, రెండో సంవత్సరం 4,575 మంది, మొత్తం 8,567 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కేంద్రాల వద్ద నిమిషం నిబంధన అమల్లో ఉంటుందన్నారు. గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులు సకాలంలో కేంద్రాలకు చేరుకునేలా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను ఉదయం 7గంటల నుంచే అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద హాల్ టికెట్‌లో సమస్య ఉంటే హెల్ప్ లైన్ నెంబర్ 91601 25322ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే పరీక్ష సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్‌శాఖ అధికారులను ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు తాగునీరు, మరుగుదొడ్లు, వైద్యసిబ్బంది ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో ఆర్డీవో చంద్రకళ, ఇన్‌చార్జి డీఈవో ఇందిర, ఆర్టీసీ డీఎం మంజుల, వైద్యాధికారి సిద్దప్ప ఉన్నారు.

అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ సంతోష్

## రవాణా శాఖలో అధికారుల బదిలీ

గద్వాల అర్బన్, ఫిబ్రవరి 17: జిల్లా రవాణా శాఖ అధికారి పురుషోత్తంరెడ్డి, ఎంవీఐ, అసిస్టెంట్ ఏంవీఐలు బదిలీ అయ్యారు. పురుషోత్తంరెడ్డి ఖైరతాబాద్, ఎంవీఐ నర్సింహస్వామి సికింద్రాబాద్ నార్త్‌జోన్, ఎంవీఐ రామేశ్వర్ రెడ్డి ఖైరతాబాద్, ఏఎంవీఐ శ్రీలక్ష్మి వికారాబాద్, ఏఎంవీఐ సాయికార్తీక్ నాగోలు, ఏఎంవీఐ శ్రీలత మేడ్చల్‌కు బదిలీ అయ్యారు. వీరి స్థానంలో ఎంవీఐలు వెంకటేశ్వర్‌రావు, అమర్‌నాథ్, కృష్ణారెడ్డి హైదరాబాద్ నుంచి గద్వాలకు బదిలీ అయ్యారు. అలాగే ఏఎంవీఐలు నాగోల్ నుంచి సత్యనారాయణ, నల్లగొండ నుంచి పవన్‌కుమార్, ఉప్పల్ నుంచి అమృతపర్షిణి, వికారాబాద్ నుంచి రమేశ్, నాగర్‌కర్నూల్ నుంచి సాయిశృతి, హైదరాబాద్ నుంచి సైదా, హైదరాబాద్ నుంచి రాజు బదిలీ అయ్యారు.

## సిలిండర్ పేలి గుడిసె దగ్ధం

కొత్తకోట,ఫిబ్రవరి17: పట్టణంలోని దేవీ టాకీస్ సమీపంలో శనివారం గట్టుయాదవ్ గుడిసెలో సిలిండర్ పేలి పూర్తిగా దగ్ధమైంది. గట్టుయాదవ్ శివమాలలో ఉన్నారు. పూజ చేసుకొని దీపం వెలిగించి బయటికి వెళ్లాడు. ఆ దీపం కింద పడడంతో సిలిండర్ పేలినట్లు భావిస్తున్నారు. ఇంట్లో భార్య, ముగ్గురు పిల్లలు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లైంది. ప్రమాదంతో ఇంట్లోని వంట సామగ్రి, బియ్యం, ఇతర సామగ్రి, కొంత నగదు, కాలి బూడిదయ్యాయి. సిలిండర్ ఎగిరి పడడంతో పక్కనే ఉన్న గోపి అనే వ్యక్తి ఇంటి గోడకు రంధ్రం పడింది. ఆ ఇంట్లోని వంట సామగ్రి, బియ్యం, ఇతర వస్తువులు పడిపోయాయి. స్థానికులు ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించడంతో వారు వచ్చి మంటలను అదుపుచేశారు. ఈ ఘటనతో ఆ ప్రాంతవాసులంతా భయాందోళనకు గురయ్యారు.

## కలలు కనండి.. సాకారం చేసుకోండి

- పీయూ వీసీ లక్ష్మీకాంత్ రాథోడ్

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 17: విద్యార్థులు కలలు కని, వాటిని సాకారం చేసుకోవాలని పాలమూరు యూనివర్సిటీ వీసీ లక్ష్మీకాంత్ రాథోడ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సిద్ధార్థ డిగ్రీ కళాశాల వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎల్లస్వామి, బాలరాజు, నాగేశ్, ఇతర అధ్యాపక బృందం తదితరులు ఉన్నారు.

## ఇన్‌స్పైర్ అవార్డులో విద్యార్థుల ప్రతిభ

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 17: కేంద్ర ప్రభుత్వం 2022-23 విద్యా సంవత్సరానికి ఆన్‌లైన్‌లో నిర్వహించిన జిల్లా